




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 06 సెప్టెంబర్ 2025


## దేశ భవిష్యత్తు తరగతి

# గదుల్లోనే నిర్మాణం

**దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.**

**నారాయణఖేడ్ లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి.**

**ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందన్న బాపూజీ మాటలను నిజం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మా ఫంక్షన్ హాల్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా,ఉపాధ్యాయ అవార్డు ల ప్రధాన కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.





ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించింది దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రత్యేక సెప్టెంబర్ ఐదును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మనదేశంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం

మిగతా 2 లో..

## జిల్లాలోని కేజీబీవీలు ఉత్తమ విద్యా

# ప్రమాణాలకు ఆదర్శం

### జిల్లా కలెక్టర్

**రామాయణపేట**

రామాయణపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు,, ఫర్నిచర్, పారిశుధ్య పరిస్థితులను



మిగతా 2 లో..

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే....



**అమీన్ పూర్ మేజర్ న్యూస్...**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులుదే అని ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట తెలిపారు. అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట ఎస్ ఎల్ ఎన్ కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు, మానవ విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అలవాటు చేయాలి అని అలాగే ప్రతి విద్యార్థి తనకు చదువు చెప్పిన గురువులను మరువరాదని ఆయన తెలిపారు, ఈ సందర్భంగా ప్రతి ఉపాధ్యాయునికి ప్రశంసా పత్రాన్ని ఉపాధ్యాయులకు అందజేసి వాళ్లను సత్కరించారు, ఇష్టా విద్యాసంస్థలో ఉద్యోగం చేసే ఒక్క ఉపాధ్యాయుడికి 5 లక్షల రూపాయలు హెల్త్ ఇన్సూరెన్స్ ని ప్రతి ఉపాధ్యాయునికి అందిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఇష్టా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ వి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి మన దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటేల్ కూడా బ్రాంచ్ ప్రిన్సిపల్ రజిత వైస్ ప్రిన్సిపల్ విజయభాస్కర్ రెడ్డి బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ తులసి వైస్ ప్రిన్సిపల్ పవన్ ఇష్టా ఐఏఎస్ అకాడమీ పటాన్చెరు బ్రాంచ్ హెడ్ మాధవి మరియు ఇష్టా విద్యా సంస్థల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆరుద్ర గణేష్ యూత్ లడ్డు వేలం పాట రూ: 29999

## దక్కించుకున్న బిఆర్ఆర్ యూత్ ప్రెసిడెంట్

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండల కేంద్రం కొత్త కాలని లోని ఆరుద్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాట లో బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సందీప్ కుమార్ రూ: 29999 లకు లడ్డు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ వినాయకుని ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రం కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గుప్త, కురుమ లక్ష్మణ్, యూత్ సభ్యులు ఆంజనేయులు, గిరి, ఆదిత్య తదితరులు ఉన్నారు.



## గణనాథుని లడ్డును 26.వేల కు కైవసం

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన భారీ గణపతి లడ్డూను గ్రామ యువకుడు మావురం బొట్టు రాజు రూ.26 వేలకు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న ఈ లడ్డూను ఉత్సవ కమిటీ సభ్యులు బొట్టు రాజుకు అందజేశారు. వినాయకుని కృపాకటాక్షాలు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అనంతరం శోభాయాత్రగా తరలి స్థానిక మల్కా చెరువులో భారీ గణనాథుని నిమజ్జన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



రామాయంపేట మేజర్ న్యూస్

జీఎస్టీ తగ్గించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. దేశవ్యాప్తంగా వివిధ వస్తువులపై జీఎస్టీని తగ్గించడం వల్ల పేద ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మేకల రమేష్, గరుగుల సుధాకర్,అక్కల నవీన్,రాజు, శంకర్, స్వామి,సందీప్ గౌడ్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకులంలో గురుపూజోత్సవం :

కౌడిపల్లి మేజర్ న్యూస్ :

కౌడిపల్లి గిరిజన సంక్షేమ గురుకులంలో శుక్రవారం ప్రిన్సిపల్ ఫణి కుమార్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించి, వివిధ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు పరిచయం చేశారు. నవ సమాజ నిర్మాణంలో గురువు ప్రాధాన్యత, విద్యార్థి జీవితంలో గురువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన ఎస్జిఎఫ్ క్రీడా పోటీలలో అండర్ 14 అండర్ 17 విభాగాలలో వాలీబాల్ మండల స్థాయిలో మొదటి స్థానం సాధించి ఆటలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ పిఈటి, పిడిలతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునంద ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు...

### మతోన్మాదులు పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర క్షమించదు...

### సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు..




దుబ్బాక మేజర్ న్యూస్:

దుబ్బాక ఏరియా రాజకీయ శిక్షణ తరగతులలో కమ్యూనిస్టు ఉద్యమ విశిష్టత - పార్టీ నిర్మాణం అనే అంశంపై అవగాహన కల్పించిన సి పి ఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తప్పెట్ల కైలాబ్ బాబు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యతిదిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికే భూమి కావాలని దొరలు భూస్వాములు రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడారని వేట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కుల మతాలకతీతంగా పోరాటాలు చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర అన్నారు.కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 4,500 మంది ప్రాణాలు ఆర్పించారని ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని తెలిపారు.ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరించి ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని,దీనిని ప్రజలు చరిత్ర క్షమించదని. తగిన బుద్ధి మతోన్మాదులకు చెబుతారని హెచ్చరించారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది. అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు.ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూ పంపకం ముఖ్యమైనదని దున్నువానికే భూమి కావాలని ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా నాయకత్వన 10 లక్షల ఎకరాల భూములను పంచిందని తెలిపారు.ఆ ఎజెండా నేటికీ పాలకవర్గాలు పూర్తి చేయలేదని ఇప్పటికీ మిగులు భూములు ఉన్నాయని భూమిలేని నిరుపేదలకు పంచడంలో విఫలమయ్యారని విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిలువ నీడలేని నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు నాటి ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేస్తుంటే నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని పేదలకు మాత్రం ఇంటి జాగా ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని సిద్దిపేట జిల్లాలో కూడా 26 మండలాలలో యూరియా దొరకక రైతాంగం ఎరువుల దుకాణాల ముందు బారులు తీరి రాత్రి పగలు యూరియా బస్తాల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగం పడుతున్న ఇబ్బందులు కనపడతలేవా అని ప్రశ్నించారు. జిల్లాలో ప్రభుత్వం అధికార యంత్రాంగం రైతాంగానికి యూరియా అందించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు.వెంటనే రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలు సకాలంలో నిర్వహించకపోవడం మూలంగా గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలన్నారు.జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.శిక్షణ తరగతుల్లో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 15వ తేదీన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభ దుబ్బాకలో జరిగే సంస్మరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాక ప్రాంతంలో తోగుట మండలంలో మల్లన్న సార్ నిర్వాసితుల పరిహారాల కొరకు ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న నిరంతర సమస్యల పరిష్కారం కొరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్న అనేక రకాల ప్రజా పోరాటాల నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉన్నదని తెలిపారు.దుబ్బాక రెవెన్యూ డివిజన్ కొరకు పోరాడుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల కోసం నిరంతరం సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్న సి పీ ఎం పార్టీ అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందని తెలిపారు. రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే గోపాలస్వామి జి భాస్కర్ జిల్లా కమిటీ సభ్యురాలు సింగిరెడ్డి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ అక్బర్పేట బొంపల్లి మండల కార్యదర్శి లింగంపేట ఎల్లయ్య మిడిదొడ్డి మండల కార్యదర్శి మద్దెల అంజయ్య నాయకులు సాజిద్ మల్లేశం శ్రీనివాస్ మహేష్ సాదిక్ లక్ష్మీనారాయణ మల్లికార్జున్ దినేష్ ప్రశాంత్ వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

, తొగుట: ఆగస్ట్ 5 మేజర్ న్యూస్

మండలంలోని చందాపూర్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జనం శుక్రవారం వైభవంగా నిర్వ హించారు.తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వీధుల్లో డప్పుశబ్దాల మధ్య గణనాథుని ఊరేగించారు. విగ్రహం ముందు చిన్నపిల్లలు, యువకులు సంతోషాలతో డ్యాన్స్ చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ పాల్వంచ నయనార్

## జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఇన్నోవేటర్స్ బ్లాక్ ప్రారంభం



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నూతనంగా నిర్మించిన ఇన్నోవేటర్స్ బ్లాక్ ను శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ పాల్వంచ నయనార్ హాజరై, పాఠశాల చైర్మన్ కె.ప్రసాద్ రెడ్డి, ఫౌండర్, డైరెక్టర్ ఓ.సతీష్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్స్ స్మిత బోగరాజు, ప్రధానోపాధ్యాయులు దాక్షాయని తో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదులను అందిస్తున్న సౌకర్యాలను ఆయన స్వయంగా వీక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్వంచ నాయనార్ మాట్లాడుతూ ... మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతికతో విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. యాజమాన్య ఆలోచన విధానాన్ని అభినందించారు. అనంతరం ఫౌండర్, డైరెక్టర్ ఓ. సతీష్ కుమార్ మాట్లాడుతూ... ఇన్నోవేటర్స్ బ్లాక్ ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పరిశోధనా దృక్పథం నైపుణ్యాల అభివృద్ధి కి అవసరమైన విశాల వేదిక పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ దాక్షాయని మాట్లాడుతూ... చదువుతోపాటు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, మీదో సంపత్తిని పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్నోవేటర్స్ బ్లాక్ విద్యార్థులకు ఒక దిక్సూచిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో తమ కాలనీవాసులు ఏర్పాటు చేసినటువంటి పీఎంర్ గణేష్ ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం ఆ గణనాథుని పురవీధులగుండా డబ్బు సప్పులతో, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించి చివరకు ఊబచెరువు వినాయక సాగర్ వద్ద తమ వినాయకున్ని నిమజ్జనం చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శనివారం జరిగేటటువంటి పెద్ద వినాయకుల నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో తొందరగా నిర్వహించాలని, వినాయక మండపందారులు తమ తమ వినాయకులను తొందరగా గాంధీ చౌక్ వద్దకు తీసుకురావాలని పత్రికాముఖంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు గంట శివన్న, చింటూ, యాదన్న, కనిగిరి శంకర్ గౌడ్, మిత్రులు నర్సింలు, విష్ణు, శ్రీను, సూరి, యాదగిరి, తాలేల్మ రాము, రాగం అనిల్, గుణాకర్, ప్రవీణ్, ఆనంద్, అఖిల్, మనోజ్, పి. ప్రవీణ్, బిట్టు యాదవ్, పరమేష్ మరియు మహిళలు, చిన్నారులు మొదలగువారు పాల్గొన్నారు.

# మీడియా మిత్రుడు శేఖర్ జన్మదిన వేడుకలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**
కొండాపూర్ మండలం మన్నాన్‌పల్లి గ్రామానికి చెందిన మీడియా మిత్రుడు శేఖర్ జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు ప్రభుదాస్, ఎర్రోళ్ల రవి, సిరిగిరి కృష్ణమూర్తి, ఇతర మీడియా మిత్రుల సమక్షంలో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్న శేఖర్‌కు ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులు కలగాలని వారు ఆకాంక్షించారు.

## బడా గణేష్ ఆశీర్వాదం పొందిన నీలం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**



ఖైరతాబాద్ బొజ్జ గణపయ్య ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు,షాల్వతో ఘనంగా సత్కరించారు.నవరాత్రులు ముగించుకుని గంగమ్మ ఓడికి బయలుదేరుతున్న గణనాథున్ని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం ముదిరాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడు భక్తుల సర్వవిఘ్నాలను తొలగించి సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రసిద్ధి చెంది భక్తుల కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్ష మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథుని దర్శించుకుంటారని ఆయన తెలిపారు.



## భరతనాట్యం సాంప్రదాయ నిమజ్జనం వేడుక

**కొండాపూర్ మేజర్ న్యూస్**
కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని వినాయక్ నగర్ కాలనీలో వినాయక నిమజ్జనాన్ని సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒకే డ్రెస్ కోడ్‌లో కోలాటం ఆడగా, పిల్లలు భరతనాట్యం ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని వినాయక నిమజ్జనాన్ని సాంప్రదాయబద్ధంగా జరిపారు. కార్యక్రమంలో ఆకుల కిషోర్, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య యాదవ్, నాగిరెడ్డి, కృష్ణ ముదిరాజ్, వీరేశం, నారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ హైదరాబాద్ కాంతి

**కంది మేజర్ న్యూస్.**
ఐఐటీ హైదరాబాద్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. భారత విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తాజాగా విడుదల చేసిన లినేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లిలో అగ్రస్థానాల్లో నిలిచింది.ఇంజనీరింగ్ విభాగంలో దేశవ్యాప్తంగా 7వ స్థానం, ఇన్నోవేషన్లలో 6వ స్థానం, ఓవరాల్ ర్యాంకింగ్లో 12వ స్థానం దక్కించుకుంది. అలాగే రీసెర్చ్ విభాగంలో 15వ స్థానం సాధించింది. గత దశాబ్ద కాలంగా ఐఐటీ హైదరాబాద్ టాప్ 10లో తన స్థానాన్ని నిలుపుకోవడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ "ఇన్నోవేషన్లు, రీసెర్చ్‌లో అధ్యాపకులు, విద్యార్థుల సమిష్టి కృషి వల్లే ఈ స్థానం సాధ్యమైంది. రెండో తరం ఐఐటీల్లో మనం టాప్ టెన్‌లో స్థిరంగా ఉండడం గర్వకారణం" అని అన్నారు.ఓవరాల్ ర్యాంకింగ్లో కూడా గౌరవనీయ స్థానం దక్కించుకున్నందుకు ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ హాజరై పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం జీఎస్టీ ని సులభతరం చేస్తూ పేద రైతు మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తోందని ఇప్పుడు జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకి నేరుగా లాభం చేకూరుతుందని అన్నారు. నిత్యవసరాల వస్తువుల గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యాయం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఆరోగ్య రంగంలో పేదలకు ఊరట కలుగుతుందని తర్మామీటర్ ఆక్సిజన్ టెస్టులు కళ్లద్దాలు వివిధ రకాల వైద్య సేవలు తక్కువ ధరలో అందనున్నాయని అన్నారు. ఇలాంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనగామ బిజెపి జిల్లా కార్యదర్శి కూరెళ్ళ రాజు గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల కిరణ్ గౌడ్, మండల నాయకులు చింతల రాజు, బొంగోని బాలు, రామచంద్రారెడ్డి, కుంభం రవీందర్ రెడ్డి, యామ శ్రీకాంత్, దాసరి కృష్ణారెడ్డి, చికోటి అజయ్, ప్రభాకర్ రెడ్డి, ఊట్ల కొండల్ రెడ్డి, నారదాసు సందీప్, నారదాసు సాయి, కెంగేర్ల నరేష్, మేడిశెట్టి బాలరాజు, సిద్ధులు, కుక్కల కనకయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**



సంగారెడ్డి లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రాంత టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనమైన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, సంఘం తరపున సన్మానించడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల భుజాలపైనే ఉంది. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది. ప్రతి శిష్యుడి విజయానికి మూలం గురువే" అని పేర్కొన్నారు.కార్యక్రమానికి గౌరవాధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్ హాజరయ్యారు. వారంతా కలిసి ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, సత్కరించారు. ఉపాధ్యాయుల త్యాగం, అంకితభావమే సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణ...



**దుబ్బాక మేజర్ న్యూస్**

కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న శ్రీ సిద్ధి వినాయక స్వామి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల 10 వ రోజు కార్యక్రమాల్లో భాగంగా దుబ్బాకలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి మున్సిపల్ సిబ్బందికి దుబ్బాక మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి మండలాల ఆశా వర్కర్లకు ఆహ్వానం అందజేసి వారి శ్రమను గౌరవిస్తూ శ్రీ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడి చిత్ర పటానికి పాలాభిషేకం

**పావన్నపేట మేజర్ న్యూస్:**

జీఎస్టీని తగ్గించి నిరుపేదలు, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కలిగించినందుకు మండల కేంద్రమైన పావన్నపేటలో శుక్రవారం బీజేపి నాయకులు జెండా ఎగుర వేసి,ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు సంతోష్ చారి, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బీకొండ రాములు, శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం,మల్లేశం, వెంకట్, వడ్ల భాగేష్, ప్రకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో వాహన పూజ షెడ్డు ప్రారంభోత్సవం



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల్లో వాహన పూజ కోసం ఓ భక్తుడు ఏర్పాటు చేసిన షెడ్డును శుక్రవారం ప్రారంభించారు.గొల్లవల్లికి చెందిన లోకేశ్వర్ శ్రీనివాస్ రెడ్డి తన మాతృమూర్తి జొన్న యశోద జ్ఞాపకార్థం ఏడుపాయల్లో వాహన పూజ కోసం షెడ్డును ఏర్పాటు చేయడంతో పాటు దుర్గమ్మ తల్లికి 57 గ్రాముల బంగారు నెక్లెస్ ను చేయించారు. రూ.2.60 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్డుకు పూజ చేయించి,ప్రారంభోత్సవం చేసి, ఆలయ సిబ్బందికి నెక్లెస్ అందజేశారు.నేడు పల్లకి సేవ నేడు సాయంత్రం 6 గంటలకు పౌర్ణమి పురస్కరించుకొని పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్న సాయిసిరి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని గాజులగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి సిరి శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందుకున్నారు.తెలంగాణ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ, విద్యాశాఖ డైరక్టర్ నవీన్ నికోలస్,ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.ఈ సంధర్భంగా సాయిసిరి మాట్లాడుతు ఉత్తమ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. సర్కార్ బడిలో చదివే విద్యార్థులను ఆల్ రౌండర్ లుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు....

**పటాన్ చేరు మేజర్ న్యూస్**




పటాన్ చేరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోని గీతం యూనివర్సిటీలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డులను గీతం హైదరాబాద్ అదన కులపతి ప్రొఫెసర్ డిఎస్ రావు అందజేశారు.ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కళాకృతి బృందం శాస్త్రీయ నృత్యాలు జూగల్బందీ లలిత సంగీతం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతం ప్రెసిడెంట్ డైరెక్టర్ డివి విఎస్ ఆర్ వర్మ, వి ఆర్ శాస్త్రి, అంబికా, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నీటి శ్రద్ధాంజలి అర్పించిన ఎమ్మెల్యే

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోగల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్తిహ దేహానికి నివాళులు అర్పించారు. కార్మికుల సంక్షేమం హక్కుల కోసం పోరాడిన మహొన్నత నాయకుడు ఎల్లయ్య అని ఆయన తెలిపారు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎల్లయ్య మరణ వార్త విన్న తోటి కార్మికులు గ్రామానికి చేరుకొని ఎల్లయ్య పార్ధిహ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.



## నూతన తహసీల్దార్ కు ఘన సన్మానం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



నూతన తహసీల్దార్ గా కోహిర్ మండలానికి బదిలీపై విచ్చేసిన తహసీల్దార్ సుప్రియకు ఘనంగా సన్మానించారు. కోహీర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గరుగుబాయ్ అశోక్ ఆధ్వర్యంలో డీలర్ల సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్, మండల సెక్రటరీ జె. అనంత్ రామ్, డీలర్లు మహేష్, ఈశ్వరయ్య, నర్సిములు, వీరన్న, వీరేశం, ఆనందం, శ్రవణ్, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డికి గౌరవ డాక్టరేట్ ఘన సత్కారం



కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు నర్సింహారెడ్డికి నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా శుక్రవారం పడమటి అనంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కృష్ణ, సిరిగిరి కృష్ణమూర్తి, అమరేందర్ రెడ్డి లక్ష్మణ్ లు ఆయనను శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుకున్నారు.నర్సింహారెడ్డి చేసిన సేవలను గుర్తించి విశ్వవిద్యాలయం గౌరవాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందని పలువురు నాయకులు తెలిపారు. మున్ముందు ఆయన ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

### మతోన్మాదులు పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర క్షమించదు



### కష్టజీవులకు అండ ఎర్రజెండా

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీర, మల్లేశం నాడు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని, దొరలు, భూస్వాముల దోపిడీ పీడనకు, వెట్టి చాకిరికి - వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ కుల, మతాలకతీతంగా ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన 4,500 మంది రక్తతర్పణం గావించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం, మల్లేశం అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి ఏరియా కమిటీ సభ్యులు బి, శ్రీనివాస్ పి, ప్రభాకర్ ఎం, బాలరాజు బి, శోభ తదితరులు పాల్గొన్నారు

# సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

### చేర్యాల ఎంఈఓ రచ్చ కృష్ణయ్య

### గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం




**చేర్యాల :**

సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోతిరెడ్డి పల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా సామాజిక సేవకులు కత్తుల భాస్కర్ రెడ్డి సహకారంతో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వాలను చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. విధినిర్వహణలో ఉపాధ్యాయులందరూ అంకితభావంతో వ్యవహరించాలని. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలనీ, మరింత విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలను బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కృషి చేయాలని కోరారు. గురుబ్రహ్మ, గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురుసాక్షా పరబ్రహ్మతస్మైశ్రీ గురువే నమః అంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని ఉపాధ్యాయులకు ముందస్తుగా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తాటికొండ వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం టింగరికారి కిషన్, సామాజిక సేవకులు అందె అశోక్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దొంతుల మల్లయ్య, కందుల శివశంకర్, జర్నలిస్టులు పెండ్యాల రాజు, అత్తిన మధు, ఉపాధ్యాయులు తలారి కనకయ్య, కే.వేణుగోపాల్, సిహెచ్ అచ్యుత్, టీ.తుకారాం, ఎం.శ్రీనివాస్, దొంగల అయిల్ రెడ్డి, ఈ. ఆంజనేయులు, కర్రోళ్ల విజయ్ కుమార్, ఆర్. సంధ్యా రాణి, ఈ. శ్యామల, అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## గణేష్ లడ్డు వేలం పాట రూ: 111111



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

కౌడిపల్లి మండలం వెల్మకన్న గ్రామంలోని కుమ్మరివాడ లో బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకు లడ్డు వేలం పాట శుక్రవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన సర్దన రాములు సులోచన దంపదులు అత్యధికంగా లడ్డు వేలం రూ. 111111 (ఒక లక్ష పదకొండువేల ఒకవంద పదకొండు రూపాయలు) పాటలో పాడి పొందడం జరిగింది. మాజీ సర్పంచ్ రాజేందర్, సత్య గ్రూప్ చైర్మన్ కుమ్మరి సతీష్ ప్రజాపతి ల చేతుల మీదుగా లడ్డును రాములు దంతులకు అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, సత్యా గ్రూప్ చైర్మన్ సతీష్ ప్రజాపతి, నవీన్, అమీన్ , జోగినాథ్, శ్రీనివాస్, విఠల్, మల్లేష్, కిషన్, వెంకట్ గ్రామస్తులు, మండలి నిర్వహులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట 10 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బంగారయ్య మాతృ మూర్తి భౌతిక కాయానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి. అనంతరం నియోజక పరిధిలోని భూంపల్లి అక్బర్ పేట మండల పరిధిలోని నగరం బి అర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాముని నర్సింలు మాతృ మూర్తి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామం నుండి మద్దూరు మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఏర్పడక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్ని ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి సంబంధిత అధికారులుపట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో రేబర్తి గ్రామానికి చెందిన టీం యువర్ బ్రదర్ జావిద్ గ్రామంలోని వాట్సాప్ గ్రూప్లో మెసేజ్ పెట్టగా పలువురు గ్రామ యువకులు గ్రామస్తులు ముందుకు వచ్చి చందాలు వేసుకొని రేబర్తి గ్రామం నుండి మండల కేంద్రానికి సమీపం వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఏపుగా పెరిగి ప్రమాదకరంగా మారిన చెట్లను జెసిపి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు వాహనదారులు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన అధికారులు తమకేం పట్టనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీంతో ప్రమాదాల నివారణ కోసం తమ వంతుగా చందాలు వేసుకొని రోడ్డుకు ఇరువైపులా చెట్లను తొలగించడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన చెట్లను తొలగించి వాహన ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన రేబర్తి గ్రామస్తులను, యువకులను ఇరు గ్రామాల ప్రజలు,వాహనదారులు వివిధ గ్రామాల ప్రజలు అభినందించారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జిన్నారం మేజర్ న్యూస్:**
ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ వాగ్దేవి సంయుక్త పాఠశాలల ఆధ్వర్యంలో గ్లోరియస్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాల,వాగ్దేవి -2, గ్లోరియస్, వ్యాసా పాఠశాలలకు సంబందించిన ఉపాధ్యాయులు సంయుక్తంగా నిర్వహించుకున్నారు. గురువులు సమాజానికి మార్గనిర్దేశకులు అని, గురువుల యొక్క సముచిత స్థానం, వారి ప్రాముఖ్యత గురించి శ్రీ వాగ్దేవి పాఠశాల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి వివరించారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అట పాటలతో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, గ్లోరియస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పవిత్ర, వ్యాసా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి,వాగ్దేవి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, వాగ్దేవి పాఠశాలల సహాయకులు సాగరిక, గిరిజ, పవిత్ర, రష్మిత, స్థానికులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఉచిత ప్రసాదంగా 41 కిలోల లడ్డు పంపిణీ



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తిలో గత నాలుగు సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా భాగ్యశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ తోపాటు దాతలు జీవన్ జగన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 41 కిలోల లడ్డును భక్తులకు నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఉచిత ప్రసాదంగా పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. మరో లడ్డును వేలంపాట ద్వారా అందించడం విశేషం. కాగా శుక్రవారం గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి స్థానిక మాధవానికుంటలో నిమజ్జనాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో భాగ్యశ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అఖిల్, యోగేష్, సుందర్ రావు, అనిల్, జగదీష్, హరీష్, శివ, గురునాథ్, రాకేష్ కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు 1.కసినివాసు మరియు 2. దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కసిని వాసు మరియు దోమల విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని జీఎస్టీ స్లాబ్ లను తక్కువ చేశారని నిత్యవసర వస్తువులను మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారని ప్రజలు దసరా దీపావళి కానుకగా జీఎస్టీని తగ్గించి బహుమతి ఇచ్చారని దేశంలో గతంలో కాంగ్రెస్ ప్రజలను పన్నుల రూపంలో దోచుకుందని లగ్జరీ కార్లు మరియు పొగాకు ఉత్పత్తుల పైన విదేశీ ఉత్పత్తుల పైన జిఎస్టి పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్ పట్టణ మాజీ అధ్యక్షులు ద్వారకా రవి మీనా గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి అజయ్, శ్రీనివాస్ రెడ్డి ,శివ, శివంగుల నాగరాజ్, మురళీధర్ రెడ్డి గురునాథ్, ప్రవీణ్, లింగమూర్తి, క్రాంతి, బాల మురళీధర్ రావు, దుర్గయ్య, శ్రీకాంత్, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ వేలం 1.21 లక్షలకు దక్కించుకున్న అనిల్ కుమార్ గౌడ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ గ్రామంలో వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వినాయక నిమజ్జనంలో లడ్డూ వేలం పాట అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ వినాయక లడ్డూను రూ. 1,21,000 కు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వినాయక లడ్డూ ప్రసాదం దక్కించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ పవిత్ర ప్రసాదాన్ని గ్రామస్తులందరికీ పంపిణీ చేస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో వినాయక సేవా సమితి సభ్యులు, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, ప్రదీప్ చారి, చింటూ, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, భక్తులు భారీగా హాజరై వినాయకుని నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన సంగారెడ్డి బీసీ సంక్షేమ సంఘం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



శుక్రవారం సంగారెడ్డి వైయస్సార్ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట భాస్కర్ జడ్పీహెచ్ఎస్ తెల్లాపురం ఆర్ కిష్టయ్య టీచర్ కొంక రమేష్ పీజీహెచ్ఎం మడపత్ చండీశ్వర్ స్వామి శ్రీమతి నాగరాణి టీచర్ లింగాపురం అరవింద్ టీచర్ గౌరవఉపాధ్యాయులను బీసీ సంక్షేమ సంఘం తరపున ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి లాంటివారు మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయ లేనిది విద్యా వ్యవస్థ మరియు సమాజ ఉన్నది సాధ్యపడదని ఈరోజు భారత దేశ ప్రథమ ఉపరాష్ట్రపతిసర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం మరియు ప్రతి సంవత్సరం ఈ సంఘం తరపున ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా గత 35 సంవత్సరాల నుండి జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున పాటిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర స్వామి ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి కార్యదర్శి సుధాకర్ గౌడ్ మరియు మహిళా జిల్లా కార్యనిర్వాక అధ్యక్షురాలు నాగరాణి మంగ గౌడ్ వీరమని జ్యోతి వెంకటేశం రవి శ్రీనివాస్ శ్రీశైలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డును కైవసం చేసుకున్న మాజీ మండల అధ్యక్షుడు

**రామాయంపేట మేజర్ న్యూస్**
నిజాంపేట మండలం పరిధిలోని నస్కల్ గ్రామంలో మైసమ్మ గల్లీలో వినాయక నవరాత్రులలో పూజలు అందుకున్న లడ్డును మాజీ మండల అధ్యక్షుడు బక్కన గారి మంజుల లింగం గౌడ్ 5018 రూపాయలకు కైవసం చేసుకున్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల్లో పూజలు అందుకున్న లడ్డును దక్కించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు అలాగే నిజాంపేట మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మైసమ్మ గల్లి నిర్వాహకులు కాలనీవాసులు పాల్గొన్నారు

## గణపతి హెూమం నిర్వహించిన జయం యువ సేన.



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సంగారెడ్డి పట్టణం సరస్వతి నగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జయం యువ సేన ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద విశ్వశాంతి కోసం గణపతి హెూమం నిర్వహించారు. ఇట్టి హెూమం కార్యక్రమం సరస్వతి ఆలయ అర్చకులు మిననాథ్ శర్మ ఆధ్వర్యంలో హెూమం పూజ కార్యక్రమం 108 గణేష్ నామాల ఆలాపన భక్తుల చే నామస్మరణ చేయించడం జరిగింది. ఇట్టి హెూమం కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర,మాట్లాడుతూ విశ్వశాంతి కోసం గణపతి హెూమం చేయడం అభినందనీయం అని, గణపతి ఆశీస్సులు రైతులు పాడి పంటలు సుభి సుభిక్షంగా ఉండాలని యువత ఉపాధి మహిళలకు వివక్ష లేని స్వేచ్ఛ రక్షణ ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమం జయం యువ సేన నాయకులు కాలనీ యువత కోడిదే మహేష్, కోట సత్యనారాయణ రాజు, సుభాష్, సుమన్, శ్రీనివాస్, సుదర్శన్, మల్లేష్, పవన్, మనీల్, పవన్, శ్రీకాంత్, కాలనీ మహిళలు, కోడిదే లింగమ్మ, కోట లక్ష్మి, చవాన్ పద్మ శ్రీనిత దేవి,జ్యోతి, శృతి,పెద్దలు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరంలో అన్నదానం.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
శుక్రవారం నాడు లోపలి కోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించమన్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అత్యధికంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రామకృష్ణ,మునిపల్లి విశ్వనాథం, గున్నాల సత్యం, బిట్ల ప్రేమ్ కుమార్, పంతులు చంద్రశేఖర్, శ్రీనివాస్ పంతులు, గాజుల అశోక్, శ్రీరాం శ్రీనివాస్, మునిపల్లి విశ్వనాథం,నాగారం నర్సింలు, పోల సిద్ధిరాములు, పొన్న మారుతి, నాగారం శివ, బాలరాజు, గుజ్జరి శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా వాసవి క్లబ్ వారోత్సవాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవి వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం వాసవి మహాసంస్థాన్ దేవాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. వాసవి వారోత్సవాల్లో భాగంగా పాత్రికేయులకు సన్మానం, పేపర్ బాయ్స్ కి సన్మానం సీనియర్ వాసవియన్ లకు సన్మానం, పేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఇసి అధికారులు చందా శ్రీధర్ పుల్లూరి ప్రకాష్, జిల్లా గవర్నర్ ఇరుకుల ప్రదీప్ డిస్టిక్ ఇంచార్జ్ కొంపల్లి విద్యాసాగర్ చిలుమకూరి నరేంద్ర, ఐపీసీ అధికారి నామా భాస్కర్ రీజియన్ చైర్మన్ అల్లంకి విజయభాస్కర్ జోన్ చైర్మన్ నామ పద్మ వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు నాలా అనురాధ కార్యదర్శి అనిత, వాసవి క్లబ్ యూత్ అధ్యక్షుడు రాజేందర్ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు



**కొల్చారం మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రులు కన్నుల పండుగగా జరుపుకున్నారు తొమ్మిది రోజులు నవరాత్రులు ముగిసిన తరువాత వినాయకుని నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు భక్తులు ప్రతిఏటా వినాయక చవితి వారాత్రులు చిన్న పెద్ద అనే తేడా లేకుండా గణపతి మండపాలు అందంగా అలంకరించి తొలి పూజలు అందుకున్న గణనాథుడు గణపతి పూజలో గ్రామాల ప్రజలు గణపతి పూజలు నిర్వహించి తమ శక్తి మీద పూజలు చేసి అన్నదానాలు నిర్వహించారు అనంతరం శుక్రవారం గణనాథుని నిమర్జనానికి గణపతి వాహనాన్ని అందంగా అలంకరించి గణనాథుని గంగమ్మ ఒడిలోకి చేర్చారు డీజే చెప్పులతో విద్యుత్ క్రాంతి దీపాలతో మహిళలు కోలాటాలు ఆడుతూ అందరిని ఆకర్షించారు వివిధ రకాలైన ప్రసాదాల భక్తులకు అందజేశారు సంప్రదాయ దుస్తులతో యువకులు డిజే చప్పుడుతో గణనాథుని వెంట బయలుదేరారు ఓ గణపయ్య మళ్ళీ రావయ్యా అంటూ ఘనమైన పూజలు నిర్వహిస్తూ గణనాథుని నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నారు కొల్చారం లోని శివాలయం వీరభద్ర చత్రపతి శివాజీ కాళికామాత టెంపుల్ ఆవరణలో కొల్చారం లోని గ్రైన్లో ఏర్పాటు చేసిన గణనాథుడు మరియు వివిధ మండపాల్లో కొలువుదీరిన గణనాథులను శుక్రవారం నిమజ్జన వేడుకలు కన్నుల పండగ గా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ గంగసాని రాజిరెడ్డి తమ్మలి సంతోష్ ముత్యం రఘు భాస్కర్ చెన్నయ్య పట్లూరి నర్సింలు చిన్న రాములు రాజేందర్ గౌడ్ సిద్ధిరాములు కొంపల్లి దుర్గ ప్రసాద్ రాజ్యం గారి రాజు సాయి వడ్ల శివకుమార్ వనమాల శ్రీధర్ అనిల్ ముత్యం అనిల్ కమ్మరి దుర్గ పతి చౌదరి గారి సుధాకర్ భద్ర వడ్ల శివకుమార్ పెద్దపురం అశోక్ రమేష్ అంజనిపుత్ర బండి శ్రీను అనంతరాజు డాక్టర్ బాలరాజు చింతల యాదగిరి అనిల్ తదితర వినాయక భక్తమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వినాయక నిమర్జనం వేడుకల్లో పాల్గొన్నారు.

